నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీఎస్ఎస్‌పీడీసీఎల్–11 కేవీ ఆజామ్ బాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ సంబంధ మరమ్మతు పనుల కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ విజయ్‌కుమార్ తెలిపారు.

- ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు ఆర్‌వోఎం ఫీడర్ పరిధిలోని ఎంఆర్‌వో ఆఫీస్, 10టీవీ, సోప్ ఫ్యాక్టరీ, ఆర్‌టీసీ కల్యాణ మండపం, అచ్చయ్యనగర్, రాజేంద్ర ఆయిల్‌మిల్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.
- ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఆజామాబాద్ ఫీడర్ పరిధిలోని రాంనగర్, శ్రీనివాస టెక్స్‌టైల్స్, ధరుందా అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.
- మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ఫీడర్ పరిధిలో రిసాల, హరినగర్, అంబేద్కర్‌నగర్, ఏఆర్‌కే నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేస్తామన్నారు.
- మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు లేపాక్షి ఫీడర్ పరిధిలో తపాడియా డయాగ్నోస్టిక్స్ సెంటర్, గోల్కొండ సిగరెట్ ఫ్యాక్టరీ, లేపాక్షి, ఎన్‌టీకే ఎస్టేట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఆయన వివరించారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



ప్రజావాణిలో పాల్గొన్న డీఎంసీ మారుతీదివాకర్

అంబర్‌పేట్: సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జీహెచ్‌ఎంసీ సర్కిల్–16 డీఎంసీ మారుతీదివాకర్ అన్నారు. సర్కిల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో కలిసి సోమవారం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆస్తి పన్ను, అంతర్గత రోడ్ల వంటి ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు జ్యోతిబాయి, రజిత అధికారులు పాల్గొన్నారు.

మాత వాకర్స్ క్లబ్ సేవలు భేష్

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్


కార్యవర్గ సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: మాత వాకర్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం సోమవారం పద్మకాలనీలో ఘనంగా జరిగింది. అధ్యక్షుడిగా డాక్టర్ వై.మురళీధరుడు, కార్యదర్శిగా అల్లాడి శ్రీనివాస్, కోశాధికారిగా కోనేరు జైహింద్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ... మాత వాకర్స్ క్లబ్ వారు సామాజిక సేవలో భాగస్వాములై సేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 301 గవర్నర్ వై.శ్రీనివాసచారి, ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షుడు కె.రామానందం, వి.నాగభూషణం, మాతా వాకర్స్ క్లబ్ సలహాదారులు డాక్టర్ శరత్‌కుమార్, ముఖ్య సలహాదారులు రామలింగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



అంబర్‌పేట్: మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బాగ్ అంబర్‌పేట పాములబస్తీలో రూ.28 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ బి.పద్మా వెంకట్‌రెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశల వారీగా అంతర్గత రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటుపై హర్షం

కాచిగూడ: కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి కృషితో మల్లిఖార్జున స్వామి భక్తుల కోసం కొమురవెల్లిలో రైల్వేస్టేషన్ ఏర్పాటు చేయనుండడంపై యాదవ సంఘం గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ చిట్టబోయిన నందకిశోర్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కాచిగూడ చెప్పల్‌బజార్‌లోని సంఘం కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం ఆలయానికి కిలోమీటరు దూరంలోనే స్టేషన్ నిర్మాణం జరుగుతుండడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

గంజాయి విక్రేత అరెస్టు

ముషీరాబాద్: గంజాయిని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ముషీరాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ సీఐ డి.రామకృష్ణ సమాచారం మేరకు... సీతాఫల్‌మండీ, రవీంద్రానగర్, సికింద్రాబాద్‌లో అక్రమంగా నాకోట్ దశరథ్ గంజాయిని విక్రయిస్తున్నాడని విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో దాడి చేసి అతడి వద్ద నుంచి 1276 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. దాడుల్లో స్టేషన్ ఎస్‌ఐలు శ్రావణ్‌కుమార్, నాగలక్ష్మి, రమేష్‌బాబు, కానిస్టేబుల్స్ వివేక్, ప్రవీణ్, హైమా, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దీపాలు వెలిగించిన రామభక్తులు



చిక్కడపల్లి: అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం సందర్భంగా వివేక్‌నగర్‌లో సోమవారం రాత్రి రామభక్తులు దీపాలు వెలిగించి, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. జై శ్రీరాం.. జైజైశ్రీరాం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వివేక్‌నగర్‌లో రామభక్తులు, బీజేపీ నాయకులు కృష్ణ చతుర్వేదుల, శ్రీనివాస్‌రెడ్డి, శ్రావణ్, రవితేజ చతర్వేదుల, మార్టూరి గిరి, రామకష్ణ, హరి, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



అంతా రామమయం

అయోధ్యలో సోమవారం బాలరాముడి విగ్రహాన్ని ప్రాణ ప్రతిష్ఠ చేసిన నేపథ్యంలో కాచిగూడ, గోల్నాక డివిజన్లలో సంబురాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఆలయాలను ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. పలు చోట్ల ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్ల ద్వారా బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ వేడుకలను భక్తులు లైవ్‌లో తిలకించారు. అలాగే అన్నదానాలు, ప్రసాద వితరణ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు, కార్పొరేటర్ కన్నె ఉమారమేశ్ యాదవ్, ఎస్.గోపాల్‌రావు, సుభాష్ పటేల్, ఎ.సూర్యప్రకాశ్ సింగ్, సి.నందకిశోర్ యాదవ్, జి.కావ్యాకిషన్ రెడ్డి, భూమా గంగాధర్ గౌడ్, రాజ్‌కుమార్ విగ్, రాజేందర్ పటేల్, దూసరి శ్రీనివాస్ గౌడ్, కాలేరు రాజు, సంతోష్ పాల్గొన్నారు.

– కాచిగూడ

అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

ఆలయాల్లో ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదానాలు

హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు


నింబోలిఅడ్డ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భజనలు చేస్తున్న భక్తులు


నెహ్రూనగర్‌లో అన్నదానం చేస్తున్న బీఆర్‌ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్, కాలేరు రాజు తదితరులు.


పటేల్‌నగర్‌లో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్


బాగ్ అంబర్‌పేట కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి

అంబర్‌పేట్ నియోజకవర్గంలో..

అంబర్‌పేట్: అయోధ్యలో సోమవారం బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో అంబర్‌పేట నియోజకవర్గవ్యాప్తంగా ఆలయాలు రామనామస్మరణతో మారుమోగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదానాలు నిర్వహించారు. పలుచోట్ల స్క్రీన్లు ఏర్పాటు చేయగా, భక్తులు లైవ్‌లో వేడుకలను తిలకించారు.


బర్కత్‌పురలో సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతంరావు


నింబోలిఅడ్డాలో ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్‌పై అయోధ్య బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనను తిలకిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి


నల్లకుంట రత్నానగర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో...


హరాస్‌పెంట శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రావు తదితరులు


ఆహోబిలం మఠంలో వేదపండితులు, స్థానిక బీజేపీ నాయకులు..


బాపునగర్‌లో ఆయోధ్య రాముడి వేషధారణలో చిన్నారులు


గోల్నాకలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న బీఆర్‌ఎస్ నేత సంతోష్


కాచిగూడ తుల్జాభవన్‌లో భజనలు చేస్తున్న భక్తులు


గోల్నాకలో బీఆర్‌ఎస్ అంబర్‌పేట ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి


బాపునగర్‌లో కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు


అడిక్‌మెట్ ఆంజనేయ స్వామి ఆలయంలో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు


రాంనగర్ మీసేవా కేంద్రం వద్ద ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్


రాంనగర్‌లో కార్పొరేటర్ రవిచారి

భక్తజన సంద్రం...

- వాడవాడలా మార్మోగిన జై శ్రీరామ్ నినాదాలు
- భక్తులతో కిటకిటలాడిన రామ, హనుమాన్ ఆలయాలు
- భారీ స్క్రీన్‌లలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనోత్సవాన్ని వీక్షించిన భక్తులు

ముషీరాబాద్: కాషాయ తోరణాలు, విద్యుత్ దీపాలు, జైశ్రీరామ్ నినాదాలు సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో పండుగ వాతావరణం చోటు చేసుకుంది. 500 ఏళ్ల వివాదానికి తెరపడి అయోధ్యలో శ్రీరాముడిని విగ్రహం ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న శుభముహూర్తాన నియోజకవర్గంలోని ప్రజలు ఆనందోత్సవాలలో మునిగితేలారు. రామాలయాలు, హనుమాన్ దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ కమిటి నిర్వాహకులు, అపార్ట్‌మెంట్ వాసులు, కాలనీలు, బస్తీల నిర్వాహకులు భారీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. సాయంత్రం శ్రీరాముడి విగ్రహ ప్రతిమలను ఊరేగించి దీపాలను వెలిగించి చీకటిని పారదోలి వెలుగును ఆహ్వానించారు.

చిక్కడపల్లిలో...

చిక్కడపల్లి: అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనోత్సవం చిక్కడపల్లిలోని దేవాలయాల్లో కనుల పండువగా జరిగింది. ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయం, వివేక్‌నగర్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో అష్టోత్తర సతమామావళి, భజన రామమందిర ప్రారంభోత్సవ ప్రత్యేక విశేషాలను ప్రత్యక్షంగా లైవ్ ద్వారా ఏర్పాటు చేసిన టీవీల ద్వారా వీక్షించారు. గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్ దంపతులు, ఈవో ఎం.దేవనాథం, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.


సత్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య


రాంనగర్ రామాలయ కమిటీ చైర్మన్ రవియాదవ్ ఆధ్వర్యంలో


రాంనగర్ చౌరస్తాలో ఆర్యవైశ్యులు...


తిలక్‌నగర్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్...


జెమిని కాలనీలో...


విద్యానగర్‌లోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో...


ఘంటసాల గ్రౌండ్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు


వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో కార్పొరేటర్ పావని...


చిక్కడపల్లిలో ఈస్ట్ సిటీ జువెలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

వడ్డెరుల సమస్యలను పరిష్కరించాలి

చిక్కడపల్లి: వడ్డెరులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వడ్డెర భవన సముదాయ ట్రస్ట్ తెలంగాణ సభ్యులు సోమవారం బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంను కోరారు. స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించినందుకు ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ, వైస్ చైర్మన్ ఎత్తిరి అంతయ్యల ఆధ్వర్యంలో బుర్రా వెంకటేశంకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ట్రస్ట్ డైరెక్టర్లు ఓర్సు కృష్ణయ్య, మక్కల వెంకటేశ్, వంటిపులి శ్రీను, పల్లపు నారాయణ, ముత్యాలు పాల్గొన్నారు.

'యుగ ధర్మాలు–పరిణామాలు' ఆవిష్కరణ



చిక్కడపల్లి: సాంస్కృతిక సంఘ సేవాసంస్థ కళానిలయం ఆధ్వర్యంలో రచయిత్రి సుందరపల్లి శ్రీదేవి రచించిన యుగ–ధర్మాలు పరిణామాలు అనే పుస్తకావిష్కరణ కార్యక్రమం సోమవారం రాత్రి త్యాగరాయ గానసభలో జరిగింది. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ ముఖ్య అతిథిగా ఆవిష్కరించి మాట్లాడారు. తొలుత అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన సందర్భంగా నిర్వహించిన భక్తిసంగీత గానలహరి అలరించింది. కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య గౌరీశంకర్, ప్రముఖులు ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

నా జీవితం ధన్యం

దోమలగూడ మాజీ కార్పొరేటర్, కరసేవకుడు రవీందర్



కవాడిగూడ: అయోధ్య రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠాపనోత్సవం సోమవారం ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా జరగడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, రామమందిరం కోసం 1990లో జరిగిన కరసేవలో పాల్గొని ఉత్తర్‌ప్రదేశ్‌లోని మాణిక్‌పూర్ సెంట్రల్ జైల్‌లో జైలు జీవితం గడిపిన మాజీ కార్పొరేటర్, కరసేవకుడు టి. రవీందర్ తన జీవితం ధన్యమైందన్నారు. అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రామమందిరంలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన దేశానికి గర్వకారణమని అన్నారు. సోమవారం దోమలగూడ అడ్వకేట్ కాలనీలో శ్రీబాలదానమ్మ ఆలయం వద్ద మాజీ కార్పొరేటర్ రవీందర్ శ్రీరాముని చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడంతో పాటు కరసేవలో తాను జైలు జీవితం అనుభవించిన సమయంలో జైలు అధికారులు ఇచ్చిన పత్రాన్ని ఆయన ప్రదర్శించారు. తాను కరసేవల పాల్గొన్న 34 ఏళ్ల తరువాత రామమందిర నిర్మాణం జరిగి రాముడికి పూజలు జరగడం తాను ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో కరసేవకు వెళ్లినప్పుడు తనను అరెస్టు చేసి మాణిక్‌పూర్‌లో 13 రోజులపాటు జైలులో ఉంచడం జరిగిందని ఆయన గుర్తుచేశారు.

నవగ్రహాల కల్యాణంతో అష్టైశ్వర్యాలు

కవాడిగూడ: నవగ్రహాల కల్యాణం జరిపించడం వల్ల అన్నిరకాల అరిష్టాలు తొలగిపోయి అష్టఐశ్వర్యాలు, సుఖసంతోషాలు భక్తులకు కలుగుతాయని శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి పేర్కొన్నారు. అయోధ్యలో శ్రీబాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరపడం ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. కోటి ప్రత్యాంగిర మహాయాగం వల్ల లోక కల్యాణం జరుగుతుందన్నారు. శ్రీ సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి 88వ అవతరణ ఉత్సవాన్ని పురస్కరించుకొని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వర పీఠం ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి ప్రత్యాంగిర మహాయాగం రెండవ రోజులో భాగంగా నవగ్రహాల కల్యాణంతోపాటు హోమం జరిగింది. శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి భక్తులకు అనుగ్రహణం చేశారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కర సేవకుల త్యాగ ఫలితమే రామ్‌లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ



ముషీరాబాద్: అయోధ్యలో బాలరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరిగిందంటే 30 ఏళ్ల క్రితం కరసేవకులు చేసిన వీరోచిత పోరాట ఫలితమేనని హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, మహారాష్ట్ర మాజీ గవర్నర్ సి.హెచ్.విద్యాసాగర్‌రావు కొనియాడారు. బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం వీక్షించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై అప్పటి కరసేవలో పాల్గొన్న కొండపల్లి మాధవ్, వెంకటరామిరెడ్డి, రొయ్యూరూ శేష సాయిలతో పాటు పలువురిని సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా అప్పటి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ తీవ్ర పోలీసు నిర్బాంధాన్ని సైతం తట్టుకొని అయోధ్య వరకు చేరుకున్నారన్నారు. ఈ క్రమంలో ఎంతో మంది లాఠీ దెబ్బలు, పోలీసు కాల్పుల్లో మరణించారని తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన సుమారు 60 మంది 21 రోజుల పాటు మీర్జాపూర్ జైలులో గడిపిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

హరినగర్‌లో...

బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడ్డం నవీన్‌ఆధ్వర్యంలో కరసేవకుల సన్మాన కార్యక్రమం హరినగర్‌లో జరిగింది. కర సేవలో పాల్గొన్న సుదర్శన్, కిషన్‌లను ఘనంగా సత్కరించారు.